
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 24 జూన్ 2024 11పేజీలు

# కొండెక్కిన కూరగాయల ధరలు



2లో



## • ప్రజల జేబులకు చిల్లులు
## • భారీగా పెరిగిన టమాట ధర

సూర్య, హుజురాబాద్

ప్రజలకు ప్రతిరోజు అత్యంత అవసరమైన కూరగాయల ధరలు కొండెక్కడంతో వాటిని కొనుగోలు చేయడం కోసం ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. ప్రజలకు నిత్యవసర వస్తువులుగా మారిన కూరగాయలు గత నాలుగు రోజులుగా రోజురోజుకు పెరిగి పోతుండడంతో ప్రజలు వాటిని కొనడం తప్పకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.



## రాయికల్‌లో దారుణం...

- మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచారం
- కేసు నమోదు చేసిన పోలీసులు

సూర్య, రాయికల్

రాయికల్ మున్సిపల్ పట్టణంలో పట్టపగలే దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. అభం శుభం తెలియని మైనర్ బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారం చేసిన సంఘటన నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం రాయికల్ పట్టణానికి చెందిన సింగు గంగ నర్సయ్యు,(60) రాయికల్ పట్టణం కు చెందిన మైనర్ (మిగతా 2లో)

రాజన్న ఆలయం...

## వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, వేములవాడ

2లో



సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

SSC 2024 లో అత్యుత్తమ GPA సాధించిన మా విద్యార్థులు






విజ్‌డమ్ & విద్యాభారతి విద్యాసంస్థలు
సార్గమ్మవీధి & అంగడి బజార్, కొడిమ్యాల.
Cell : 9949597172, 9866647644, 9959616414

# రాజన్న ఆలయం... వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు చర్యలు
- రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి
- మూలవాగుపై వంతెన పనులు చేపట్టాలి
- రాజన్న కోడెల సంరక్షణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- వేములవాడలో రోడ్ల విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలి



**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న ఆలయం,వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం,వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఆలయ ఈ.ఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలుపెట్టాలని దీని కోసం పనులు పూర్తి చేయాలని విప్ ఆది సూచించారు.

**ఆధునిక పద్ధతుల్లో షెడ్లు**

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కుల్లో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు.వందలాది గోవులను సంరక్షించేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలని ఆదేశించారు. అలాగే గోశాల మొత్తం ఫ్లోరింగ్ సీసీ చేయించాలని, గోవులకు దానా,పచ్చిగడ్డి పెట్టాలని సూచించారు.

**ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి**

వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విప్ ఆది ఆదేశించారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ అధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్,కలెక్టర్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్,ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు.పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.

**నూతన గదుల నిర్మాణం**

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాలను నిర్మించాలని ఆదేశించారు.

గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు.

**పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు.**

వేములవాడ రెండో బై పాస్ లో 60 స్టాల్స్, వేములవాడ రెండో బై పాస్ రోడ్డు లో రూ. 70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నామని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనున్నామని వివరించారు.

**రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక**

వేములవాడ పట్టణ ప్రజలతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి గుడి ముందర వరకు మొదటి ఫేజ్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు.రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మురుగు నీరు చేరకుండా చర్యలు**

వేములవాడ గుడి చెరువు, మూలవాగు లో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కాలువల ద్వారా గుడి చెరువు లో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్.టీ.పీ. ప్లాంట్ నిర్మించి,నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,ఈఓ రామకృష్ణ,ఆలయ ఈఈ రాజేష్,మున్సిపల్ కమీషనర్ అన్వేష్,తహసీల్దార్ మహేష్ కుమార్,తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్‌లో దారుణం..

(మొదటి పేజి తరువాయి)

బాలిక ను ఉదయం 11:30 ప్రాంతంలో తన టైలర్ దుకాణంలోకి పిలుచుకొని,మాయమాటలు చెప్పి లొంగదీసుకుని బలవంతంగా శారీకంగా అనుభవించి అత్యాచారానికి ఒడిగట్టాడు,ఇట్టి విషయమై మైనర్ బాలిక తల్లి పిర్యాదు మేరకు సింగు గంగ నర్సయ్య పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ దేవేందర్ తెలిపారు.

## కొండెక్కిన కూరగాయల ధరలు

**సూర్య, హుజురాబాద్**

మొన్నటి వరకు మార్కెట్ లో కిలోకి టమాటలు 40, 50 రూపాయలు ఉండగా నేడు వంద రూపాయలకు చేరాయి. ఉల్లిగడ్డ, ఆలుగడ్డ, బీరకాయలు, సొరకాయ, గోరు చిక్కుడు కాయ, దొండకాయలు, క్యాబేజీ ఏవి కూడా 80 రూపాయలకు తగ్గడం లేదు. మునక్కాడలు అందనంత ఎత్తులో పెరిగిపోయాయి. కొత్తిమీర, పుదీనా, మెంతి, పాలకూర, బచ్చలి కూర, గంగవాయిల కూర తదితర ఆకుకూరలు సైతం ధరలు అమాంతం పెరిగిపోయాయి. నిమ్మకాయలైతే పది రూపాయలకు రెండు మాత్రమే ఇస్తున్నారు. క్యారెట్, బీట్ రూట్, ఫూల్ గోబి లు సైతం సామాన్యులకు దూరమయ్యాయని చెప్పవచ్చు. మార్కెట్ కు వెళ్లి ఒక కుటుంబానికి సరిపడా కూరగాయలు తెచ్చుకోవాలంటే 500 రూపాయలు కూడా సరిపోవడం లేదని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. పప్పులు, నూనె ధరలు కూడా పెరగడం, కూరగాయల ధరలు కూడా పెరగడంతో కుటుంబ పోషణ భారం అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**టమాట బంగారమైంది....**

ఒక వారం క్రితం వరకు తక్కువగా ఉన్న టమాట ధరలు ఒక్కసారిగా కిలోకు వందకు పైగా పెరగడంతో టమాట బంగారంగా మారిందని హుజురాబాద్ కు చెందిన జ్యోతి రాణి అన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**సూర్య, రాయికల్**



భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద వారికి నివాళులు అర్పించి,వారి బలిదానానికి గుర్తుగా కార్యకర్తలు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ కడార్ల శ్రీనివాస్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి రాజేష్,ఉపాధ్యక్షులు పాలెపు శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు దాసరి రవి, నాయకులు ఎల్లా గౌడ్,చింత రాజేష్.కుంబోజీ.సత్యనారాయణ.ఐ టి. సెల్ అధ్యక్షుడు కట్కం కిషోర్,జోగ గంగరాజం,తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ మాట నిలబెట్టుకున్న సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జూలపల్లి**

ఏక కాలంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ మంత్రివర్గ నిర్ణయాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన నాయకులు రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు.జై కాంగ్రెస్.. జై రేవంత్ అంటూ నినాదాలు చేశారు. అప్పుల్లో ఉన్న రైతులకు రుణమాఫీ ఎంతో మేలు చేస్తుందని నాయకులు అభివర్ణించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి విడతలవారీగా రుణమాఫీ చేస్తూ ఐదు సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేకపోయిందని కాంగ్రెస్ నాయకులు దారబోయిన నరసింహం ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గందు సంజీవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు, మానుమండ్ల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ అడువాల తిరుపతి,బండి స్వామి, సిరికొండ కొమురయ్య, శ్రీనివాస్,అమరగాని లింగయ్య, కందుకూరి అంజయ్య, కొమ్మ పోచాలు,ఈర్ల స్వామి,పారకుల మహేష్,అతిక్ పాషా పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**

బిజెపి ఆవిర్భావ సిద్ధాంత కర్త డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తాలో బిజెపి శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పరిసర ప్రాంతంలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఇల్లంధకుంట మండలం బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, హిందుత్వ జాతీయవదాన్ని ప్రగాఢంగా విశ్వసించేవాడని, నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత కష్టమైనా పోరాడే తత్వం వున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తన రాజకీయ జీవితాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీతో ప్రారంభించి, అనతికాలంలోనే నెహ్రూ నాయకత్వంలో ఏర్పడ్డ భారత ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పనిచేశాడని, కానీ ఆనాడు ప్రధానిగా ఉన్న జవహార్ లాల్ నెహ్రూ తీసుకున్న ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా 1949లో తన మంత్రి పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి1951 జనసంఘ్ పార్టీని స్థాపించి దానికి వ్యవస్థాపక అధ్యక్షుడిగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పనిచేశాడని తెలిపారు. దేశంలోనే తొలి హిందువాద రాజకీయ పార్టీగా జనసంఘ్ ఏర్పడిందన్నారు. ఈ దేశంలో ఒకటే చట్టం, ఒకటే జెండా ఉండాలని ప్రగాఢంగా విశ్వసించేవాడని, దేశంలో ఉన్న అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందాలని కోరుకునే వ్యక్తి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని గుర్తు చేశారు. అతని ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా, అతను చూపిన దారిలో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో పాటు బీజేపీ నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, కంకణాల రవీందర్ రెడ్డి, బొమ్మడి శ్రీధర్ రెడ్డి, ఎండి షఫీ, సాయి రెడ్డి, సతీష్ యాదవ్, నర్ర మధుకర్, దుర్గయ్య, కోమల్ రెడ్డి, జగన్ రెడ్డి, రాజయ్య, దేవేందర్,విశ్వేశ్ కుమార్ పాల్గొన్నారు.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య జూలపల్లి**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాంప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతి మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ముఖర్జీ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు.1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించేవారు.జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రాతిపదికను వ్యతిరేకించి"ఏక్ దేశ్‌మే దో ప్రధాన్,దో విధాన్ ఔర్,దో నిషాన్ నహీ చెలేగా"నినాదాన్ని లేవనెత్తారు.హిందూ మహాసభ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ,జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందారు.స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేసిన ఆయన 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబర్ 21,1951 న జనసంఘ్ పార్టీ ని స్థాపించి,ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మరణిం చేవరకు కొనసాగిన ఆయన మృతి ఇప్పటికీ అనుమానాస్పదమే"కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే భారతీయ జాతీయ కాంగ్రెసు విధానాన్ని వ్యతిరేకించిన మొదటి వ్యక్తి ముఖర్జీ మాత్రమే భారతీయ జనసంఘ్ భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెంది రెండు పార్లమెంట్ సీట్లతో మొదలై భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గుర్తించే స్థాయికి దేశ ప్రధానులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్,ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేశారు.ముఖర్జీ జయంతి రోజునే ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెండె రాజయ్య, కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల ఆంజనేయులు, గడ్డం తిరుపతి రెడ్డి, నల్ల గంగారెడ్డి, కళ్లెం శ్రీనివాసరెడ్డి, సాయిల్ల రాజమల్లు, బొజ్జ అంజయ్య,గనవేని అజయ్,మారం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల రాజేశం**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్రంలోని రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్గానికి జిల్లా కిసాన్ కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ నేడు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయడంతో పాటు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పురం రాజేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత ప్రభుత్వమని గతంలో వైయస్సార్ హయాంలో 2014లో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండు లక్షల రుణమాఫీ చేస్తూ నిర్ణయం తీసుకోవడం అలాగే ఇప్పుడు రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగం యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించడం పట్ల జిల్లా కిసాన్ కాంగ్రెస్ పక్షాన జిల్లా రైతుల పక్షాన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల మరియు ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం పట్ల ఎంతటి చిత్తశుద్ధి ఉంటుందో ప్రతిపక్ష నేతలు గుర్తించాలని అనవసపు రాద్ధాంతాలు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బిరుదు తల్లి ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ విన్నరాజ మల్లయ్య, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొత్తం తిరుపతి గౌడ్, నాయకులు రామిడి రాజిరెడ్డి, సిరికొండ శివప్రసాద్, నాగుల సతీష్, వంగల విద్యాసాగర్, నూనె గోపాల్ రెడ్డి రాజకుమార్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ బోయవాడలో మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కొమురవెల్లి అశోక్ స్వర్ణలత తేజ మౌనిక క్రిశిక సహకారంతో సుమారు 70 మంది పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ, స్టేషనరీ ఐటమ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ రూప హనురు తదితరులు పాల్గొనడం జరిగింది. బుక్స్ తీసుకునే పిల్లలు మంచిగా చదువుకోవాలని వాళ్ళకి చెప్పి తీసుకున్న వాళ్లలో క్లాస్ ఫస్ట్ వచ్చిన వాళ్ళకి మంచి బహుమతి ఇస్తానని పిల్లకి చెప్పడం జరిగింది పిల్లలు కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## రెండు లక్షల రుణమాఫీ నిర్ణయంపై రైతులతో నగర కాంగ్రెస్ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చు చున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లిలోని బస్ స్టాప్ వద్ద రైతులకు సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల రైతులు ఎంతో సంతోషిస్తున్నారని ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను ఎంత భారమైన నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరవై అయిదువేల రూపాయలు మాఫీ చేయడానికి అయిదు సంవత్సరాలు పట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని ఛాలెంజ్ చేసిన మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా పత్రం సిద్ధం చేసుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం పట్ల రైతుల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు మెతుకు కాంతయ్య,మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య,పెంచాల లక్ష్మణ్ రావు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,హసీన,దండి రవీందర్,చింతపండు కనుకయ్య, కొమ్మ సతీష్,హజార్,కారోబార్ మల్లయ్య,చంద్రయ్య యాదవ్, కొనగాని అనిల్, షబానా మహమ్మద్,జ్యోతి రెడ్డి,ముల్కల కవిత, తిరుమల,పెద్దిగారి తిరుపతి, జిలుకర రమేష్,మాసుం ఖాన్,కీర్తి కుమార్,పాంద్రాల లింగమూర్తి ,బషీర్, ఖలీల్,గాలి అనిల్ కుమార్, రాజ్ కుమార్,ఇమ్రాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా యువజన చైతన్య మూర్తికి శ్రద్ధాంజలి

**- ఆదర్శ యువజన జిల్లాగా తీర్చిదిద్దిన రామారావు**

**- అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు నాగిరెడ్డి సిద్ధారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో క్రీడా సాహిత్య యువజన రంగాలలో యువకులను చైతన్యపరిచిన మార్గదర్శకులు కరీంనగర్ జిల్లా మాజీ యూత్ కోఆర్డినేటర్ శ్రీ శే వేముగంటి రామారావు అని అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు నాగిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు ఇటీవలే అకాల మరణం పొందిన వేముగంటి రామారావు గారి ఫోటోకు కరీంనగర్ లోని వారి ఇంటిలో పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామంలో యువకుల లో నిగూఢంగా దాగి ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి వారిని క్రీడా సాంస్కృతిక మరియు యువజన కార్యక్రమాలలో చైతన్యపరిచి రాష్ట్ర జాతీయస్థాయికి పంపించి వారిని ఉన్నత శ్రేణి పౌరులుగా తీర్చిదిద్దినటువంటి వారని తెలిపారు వివిధ శిక్షణ శిబిరాలతో పాటుగా మారుమూల గ్రామాల్లో యువజన క్లబ్స్ ను ఏర్పాటు చేసినటువంటి మొదటి వ్యక్తి రామారావు అని తెలిపారు సాధు జీవనం గడిపి ప్రతి క్షణం యువకుల గురించి పరితపించే వారని కొనియాడారు వారి సేవలను దృష్టిలో పెట్టుకొని నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వారికి పార్లమెంటుకు కరీంనగర్ అభ్యర్థిగా పోటీ చేయవలసిందిగా కోరగా వారు సున్నితంగా నిరాకరించిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు వీరితోపాటు రామారావు సోదరుడు జితేందర్ రావు తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి యోగ కోచ్ వావిలాల కిష్టయ్య తదితరులు వారి ఆత్మకు శాంతి కలగాలని తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరుస్తూ శ్రద్ధాంజలి ఘటించారు

## ఘనంగా ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, స్వర్గీయ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, నాయకులు నల్ల సుమన్, తూర్పాటి రాజు, వొడ్నాల విజయ్ కుమార్, తిప్పబత్తిని రాజు, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, క్యాస వెంకన్న, ఆవుల సదయ్య, కుసుమ సమ్మయ్య, మొలుగురి నాగరాజు, గుండ భార్గవ్, నీలం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద చిన్నారికి అండగా నిలిచిన విద్యా ఫౌండేషన్

**సూర్య, చొప్పదండి**



5 సంవత్సరాల అమ్మాయికి ఆపన్న హస్తం అందించి అండగా నిలిచింది చొప్పదండి విద్యా ఫౌండేషన్. చిన్నారి చదువు పూర్తయ్యేంత వరకు ఖర్చులు భరించడానికి విద్య ఫౌండేషన్ ముందుకు వచ్చింది. చొప్పదండి మండల కేంద్రం లోని 1 వ వార్డ్ కు చెందిన బీనవేని అంజి మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అంజి మృతితో ఆ కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో చిన్న కూతురు అవనిత ఐదు సంవత్సరాల అమ్మాయి తన తల్లితో పాటు నానమ్మ వద్ద ఉంటోంది. తన మనమరాలును చదివించే స్థోమత లేక పోవడంతో చొప్పదండికి చెందిన విద్య ఫౌండేషన్ ను సంప్రదించారు. వివరాలు తెలుసుకున్న ఫౌండేషన్ వారు అమ్మాయి చదువు పూర్తయ్యేంత వరకు చదివించడానికి ముందుకు వచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి చదువు చుదువు కుంటానని అన్నా కూడా దాతల సహకారంతో చదివిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ముగ్గురిని తీసుకున్నామని ఈ అమ్మాయితో నలుగురికి ఆపన్నహస్తం అందించినట్టవుతుందని ఫౌండేషన్ చైర్మన్ పచ్చు నూరి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కటుకం నారాయణ, దాసరి మునిందర్,పైడా మహేష్,వల్లాల జగన్,మహేశుని మల్లేశం,బొద్దుల వెంకటేశం,ఫౌండేషన్ దాతలు: కొంజర్ల రవి,కొత్త శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా బలిదాన్ దివాస్

**సూర్య జమ్మికుంట**



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలి దాన్ దివాస్ కార్యక్రమాన్ని జమ్మి కుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాసకోటి గణేష్ మోతే స్వామి ఇంటికల స్వరూప తుడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు రావుల శ్రీనివాస్ రాకేష్ ఠాగూర్ కొండ్లె నాగేష్ మేక సుధాకర్ రెడ్డి పత్తి జనార్దన్ రెడ్డి శీలం జయప్రకాష్ గర్రెపల్లి నిరూప రాణి రాచపల్లి ప్రశాంత్ అప్పల రవీందర్ ముకుంద సుధాకర్ ఉడుగుల మహేందర్ వేముల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారతవని కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ....

**- బలిదాన్ దివస్ వేడుకల్లో బిజెపి నేతలు బొంతల కళ్యాణ్ చంద్ర, దురిశెట్టి సంపత్...**

**సూర్య తిమ్మాపూర్**

జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ , స్వాతంత్రం కోసం, అఖండ భారతవనికోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ , ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయ వాది, మాజీ కేంద్రమంత్రి, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శటి సంపత్ కొనియాడారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని 133, 134 పోలింగ్ బూత్ లో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముందుగా స్థానిక బిజెపితో శ్రేణులతో కలిసి శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిభజించు,పాలించు.. అనే కుహానా రాజకీయాలను శ్యామ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం ఒకే జెండా , ఒకే దేశం ఒకే ప్రధాని , ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఉండాలని వాటిని సాధించే క్రమంలో అఖండ భారతవని కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన ప్రాణ త్యాగం వృధా పోలేదని, ఇవాళ జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛ లభించిందనీ,. ఆర్టికల్ 370 రద్దుతో ఆయన కల సాకారమైందన్నారు. ముఖ్యంగాజమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్ట్ అయిన ముఖర్జీ జూన్ 23, 1953లో పోలీసులు కస్టడీలోనే ప్రాణత్యాగంచేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశలో ఓ గొప్ప దేశభక్తుడు , భరతమాత ముద్దుబిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీని కోల్పోయిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో 133 ,134 బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, నాగరాజు, నరసింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 24 జూన్ 2024


# ఘనంగ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం బలిదాన్ దివాస్ సంధర్భంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గొప్ప జాతీయవాది జనససంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో నాయకులు కార్యకర్తలకు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు అఖండ భారత వాని కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు జమ్ము కాశ్మీర్ విషయంలో ఏక్ దేశ్ మే, దో నిసాన్, దో ప్రధాన్, దో విధాన్, నహి



చలేగా అని గర్జించి దేశ సమగ్రత కోసం బలి దానమైన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. విభజించు పాలించు అనే కాంగ్రెస్ కుహానా రాజకీయాలను వ్యతిరేకించిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ప్రాణ త్యాగం ఫలితమే ఇవ్వాల జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ లభించింది ఆర్టికల్ 370 రద్దు తో ఆయన కల సహకారం అయింది. జమ్ము కాశ్మీర్ కు స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్టు అయిన ముఖర్జీ జూన్ 23 1953లో పోలీస్ కకస్టడీలోనే ప్రాణ త్యాగం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాయత అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వడ్లకొండ బుచ్చి రాములు, బిజెపి మండల ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, మండల కార్యదర్శి పులి శేఖర్, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు మచ్చ రాజు, బిజెపి నాయకులు వెంకట్రావు ,మంచాల భూమేష్, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జి వర్ధంతి

**సూర్య జగిత్యాల**



డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలి దాన్ దివాస్ పుణ్యతిథి సందర్భంగా ఆది వారం బిజెపి జగిత్యాల జిల్లా కార్యా లయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ సిరికొండ లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారెడ్డి, గడ్డాల లక్ష్మి, ఇట్యాల రామ్,గంగాధర్, సిరిపురం బాలాజీ,శంకర్, గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అభివృద్ధి పనులకు జెడ్పీ చైర్ పర్సన్ భూమిపూజ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపానికి అభివృద్ధి పనుల నిర్మాణం కోసం జిల్లా జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ రూ.50 లక్షల రూపాయిలు మంజూరు చేసి ఆదివారం రోజున భూమిపూజ చేశారు. మున్నూరుకాపు కళ్యాణ మండపానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేసిన జిల్లా జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంతకు మున్నూరు కాపు కుల సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ,లైశెట్టి వెంకన్న,న్యాయవాది శ్రీరాములు,హరి అశోక్ కుమార్,గోపు రాజారెడ్డి,పడాల తిరుపతి,బండారి విజయ్,కొలగాని మధుసూదన్,పుప్పాల అశోక్,చీటీ లక్ష్మీ నారా యణ,లైశెట్టి నారాయణ,లైశెట్టి శేఖర్,చిట్ల అంజన్న, అయ్యోరి సుధాకర్, కూతురు శేఖర్,తీగెల అశోక్,తీగెలా వెంకన్న,సంగి శేఖర్,సౌళ్ల భీమన్న, భూపతి పూర్ లక్ష్మీనారాయణ మార్గం నరేష్,మల్లాపూర్ మండల అధ్యక్షుడు ముత్యాల శంకర్,గజ్జి శ్రీనివాస్,కోరుట్ల మండల అధ్యక్షుడు నత్తి రాజ్ కుమార్, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన అధ్యక్ష కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సీ ఐ నిరంజన్ రెడ్డి

**సూర్య మెట్‌పల్లి:-**



బదిలీల్లో భాగంగా మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చిన నిరంజన్ రెడ్డి సర్కిల్ కార్యాలయంలో ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మారెమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా వుండాలి

**- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**



వర్షపు జల్లుల ప్రారంభం నుండే గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందుంటారని అందులో భాగంగా మారెమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలను సుభిక్షంగా వుంచాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా బోనాలతో వెళ్లి మారెమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా కొలుస్తున్న మారెమ్మ దేవత కోరిన కోరికలు తీర్చుడంలో ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు శని గారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్,చిట్యాల శ్రీనివాస్, చెట్పల్లి లక్ష్మణ్, కంబ నంది, పసుల కృష్ణ ప్రసాద్,గంగారాం, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి

**సూర్య మెట్‌పల్లి:-**



కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కోరుట్ల నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి జలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాం ప్రసాద్, ఆకుల లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్ సోమిరెడి శివ, నరేష్, ప్రసాద్, రాజ శేఖర్, షేక్ మహ్మద్, ముఖిమ్, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**సూర్య మెట్‌పల్లి:-**



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతీయ జనసంఘ్ ను స్థాపించి హిందువులందరిని ఏకతాటి పైకి తెచ్చిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనికేల నవీన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేట విజయ్, నాయకులు కలాలి రాజిరెడ్డి, సుంకె అశోక్, సుతరి భూమ రెడ్డి, సాయి ప్రసాద్, అరిగెల రాకేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమంలో ప్రవేశం కొరకు 2024-25 సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసిందని జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జగిత్యాల జిల్లాలోని ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులైన ఎస్సి, ఎస్టీ, బిసి అభ్యర్థులు జులై 10 లోగా %షఙష్.స్త్రరబఎఎశఅతీఙశ్రీవ.ఙశీ.అఅ% అనే వెబ్ సైట్ లో తమ అప్లికేషన్ ను ఆన్లైన్ ద్వారా సమర్పించాలన్నారు. ఇది పూర్తిగా రెసిడెన్షియల్ పద్దతిలో ఉచిత భోజన వసతి సౌకర్యాలతో 10 నెలల శిక్షణను అందించబడునని వివరించారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 9959264770 కి సంప్రదించాలన్నారు.

## ఆదర్శంగా నిలిచిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

**సూర్య జగిత్యాల**



జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు అన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1934లో 33 సంవత్సరాలకే కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమితులైనారన్నారు. కలకత్తా హై కోర్టులో అడ్వకేట్ గా పనిచేశారని, నెహ్రూ నాయకత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. తరువాత దేశంలోనే తొలి హిందూ వాద పార్టీగా జన సంఘ్ స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లీ కాశీనాదం, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పొచమల్లు, నరెందుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బశెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, బషెట్టి ధుబ్బరాజం, రామచంద్రం, కస్తూరి లక్ష్మ రెడ్డి, మహేష్ సంపత్ రావు, కొత్తకొండ బాలన్న, గొల్లపల్లి సత్యనారాయన గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగ పోచమ్మ బోనాలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆద ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచ ్మ బోనాల పండుగ నిర్వహిం చినారు. డప్పు చప్పులతో మహి ళలు. బోనాలతో అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు పడి పంటలు మంచిగా పండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి. కొత్తూరి స్వామి, కుల పెద్ద మనుషులు పర్లపెల్లి మల్లయ్య, కొత్తూరు దేవయ్య, కొత్తూరు మహేష్, పెంట రాజయ్య, మహంకాళి లక్ష్మణ్, రామంచ లక్ష్మణ్,మేక రఘుపతి,మహిళలు గ్రామ ప్రజలు యువకులు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

**సూర్య ఎండపల్లి**



చదువులమ్మ ఒడిలో అలనాటి మధ ుర క్షణాలను గుర్తు చేస ుకుంటూ చిన్న నాటి మిత్రులందరూ కలసిన అనంద భావోద్వేగ వాతా వరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఎండ పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాటశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థులుగా దేశ విదేశాలు పలు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఒకే సారి కలవగా అలనాటి మధుర క్షణాలను చిలిపి పనులని నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. చిన్న నాడు చదువు నేర్పిన గురువులని సత్కరించుకుంటూ గురువుల పట్ల వారి అభిమానాన్ని చాటుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులుగా తమకు భవిష్యత్తు పునాదులు వేసిన పాఠశాలకు రుణ పడి ఉంటామని, పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి ,సుధాకర్ రాజేశ్వర్రావు ,బంగారయ్య ,రామస్వామి మల్లేశం ,రవీందర్ ,సుధారాణి ,వసంత లక్ష్మీరాజం ,నరేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 24 జూన్ 2024



## మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుని

# కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం

### - రెండు రోజులు జరిగిన ఆందోళనల ఫలితంగా దిగి వచ్చిన యాజమాన్యం,కాంట్రాక్టర్స్



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లోని వకీల్ పల్లి గనిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు జనగామ శర్మ ప్రమాదవశాత్తు ఈ నెల 21వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు జనగామ శర్మ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ఉద్యోగం డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ వద్ద కార్మిక సంఘాల ఆందోళనల ఫలితంగా సింగరేణి యాజమాన్యం,కాంట్రాక్టర్స్ దిగివచ్చి రూ. 15 లక్షలు కుటుంబానికి నష్టపరిహారం గా ఇవ్వడానికి మరియు కుటుంబంలో ఇద్దరి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించడం జరిగింది. గత రెండు రోజులుగా కార్మిక సంఘాల నాయకులు సింగరేణి యాజమాన్యం తో అనేక దఫాలుగా చర్చలు జరిపి చివరికి ఈ రోజు ఒక అంగీకారానికి రావడం జరిగింది. సింగరేణి యాజమాన్యం రూ.5 లక్షలు, కాంట్రాక్టర్ అసోసియేషన్ నుండి రూ.6 లక్షలు, ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి రూ.2 లక్షలు, సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రెండు లక్షల రూపాయలు అలాగే వీటితో పాటు కుటుంబంలో ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వడానికి ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో ఏఐటియుసి యూనియన్ నుండి బుర్ర తిరుపతి, జి.రవీందర్, రాజారత్నం, ఐఎఫ్టీయూ నుండి ఈ.నరేష్, బి.అశోక్, సిఐటియు యూనియన్ నుండి వేల్పుల కుమారస్వామి, హెచ్ఎంఎస్ యూనియన్ నుండి నారాయణ, రమేష్,టిబిజికెఎస్ యూనియన్ నుండి ఎం. రాంమూర్తి, పి.రవి, వడ్డేపల్లి శంకర్, టిసికెఎస్ నుంచి మద్దెల శ్రీనివాస్, టిఎన్టియుసి యూనియన్ నుండి ఏడుకొండలు,ఎంఆర్పిఎస్ నుండి మంద రవికుమార్, గుర్రం శ్రీనివాస్, కాశీపేట రాజన్న,టిఎస్ యుఎస్ నుండి శేఖర్, రాయపోశం, కమాన్పూర్ మండల మార్కెట్ చైర్మన్ దాసరి రాయలింగు, బుచ్చిబాబు,సింగరేణి అధికారులు,పోలీసు అధికారులు, కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఏటీఎం తొలగింపు

### -ఇబ్బందుల్లో వినియోగదారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ లోని సీ-2 క్వార్టర్ లో ఉన్న రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ (ఆంధ్రాబ్యాంక్) ఏటీఎం యంత్రంను తొలగించారు. గత కొన్ని రోజులుగా బ్యాంక్ గోడలో బిగించిన యంత్రం కానరావడం లేదు. ఈ గోడను మూసివేశారు. ఇక ఇక్కడ ఏటీఎం ఏర్పాటు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలిసింది. ఏటీఎం యంత్రం లేకపోవడంతో ప్రతిరోజు వినియోగదారులు, ఇతరులు ఏటీఎం కార్డులు పట్టుకొని వచ్చి వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. దీంతో వారు ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికైనా యూనియన్ బ్యాంక్ యజమాన్యం, ఉన్నతాధికారులు స్పందించి ఏటీఎం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



వసుంధర విజ్ఞాన వికాస మండలి 31 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు రంగాల్లో కృషి చేస్తున్న పలువురిని స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన గంట పద్మ (తాజా మాజీ సర్పంచ్) చేసిన సామాజిక సేవలు గుర్తించి స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు వైద్యుడు మధుకర్ రెడ్డి తెలిపారు. వీరికి ఈ నెల 26 తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా గంట పద్మ కు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## 25 మండల స్థాయి పాఠశాల క్రీడా ఎంపిక పోటీలు

### -రామగిరి ఎంఈఓ సురేంద్ర కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లోని ఈ నెల 25వ తేదీన నాగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎం.ఈ.ఓ టి.సురేందర్ కుమార్ తెలిపారు మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రభుత్వమోధిత పాఠశాలలో 4వ తరగతి చదువ ౹తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ కు సెలక్షన్ నిర్వహించబడును. క్రీడ పోటీలకు హాజరయ్యే విద్యార్థులు మూడవ తరగతి పూర్తి చేసి ఉండాలని ఆయన తెలిపారు. డేట్ అఫ్ బర్త్ 01.09.2015 నుంచి 31.08.2016 వరకు ఈ సంవత్సరంలో పుట్టిన వాళ్ళు మాత్రమే అర్హులని తెలిపారు. సెలక్షన్ కు హాజరు అయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి స్టడీ, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, తహసీల్దార్ / పంచాయతీ సెక్రటరీ గారిచే జారీ చేయబడిన పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తహసీల్దార్ చే జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం వెంట తీసుకొని రావాలన్నారు. లంచ్ బాక్స్ తో ఉదయం 8 గంటలకు హాజరు కావలసిందిగా ఆయన కోరారు. ఈ క్రింది సామర్థ్యాలను విద్యార్థులు పరీక్షించడం జరుగుతుంది. ఎత్తు,బరువు,30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్,స్టాండింగ్ బ్రాడ్ జంప్,6%శ%10 మీటర్ల సెటిల్ రన్, స్టాండింగ్ వర్టికల్ జంప్,ఫ్లెక్సిబులిటీ టెస్ట్,మెడిసిన్ బాల్ త్రో ఒక కేజీ ది, 800 మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తారు. ఇతర సందేహాలకు స్కూల్ అస్సిటెంట్ సతీష్ సెల్.నెంబర్ 9494729515 కు ఫోన్ చేయాలనీ కోరారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో ఎలువాక వెంకన్న దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగరావు, ఎలువాక శ్రీనివాస్, వేపచెట్టు చందు, ఎలువాక మల్లయ్య, బ%శీ%కుటం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సదాశయ ఆధ్వర్యంలో నేత్రదానం

**సూర్య ఓదెల**

మండలానికి చెందిన బండి రామస్వామి అనే వృద్ధుడు శనివారం మృతి చెందగా అతని నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అందులకు చూపు ప్రసాదించవచ్చునని సదాశియ పౌండేషన్ జాతీయ కార్యదర్శి ఎం భీష్మాచారి కుటుంబ సభ్యులు అయిన భార్య లక్ష్మి ,కుమారుడు ఆదినారాయణ కోడలు మానస, కూతుర్లు అల్లుళ్లు శోభారాణి భూమయ్య, సరోజన నరసయ్య లకు అవగాహన కల్పించారు. దానికి వారు ఒప్పుకొని ముందుకు రావడంతో హైదరాబాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో మృతుడి నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకు కు తరలించారు. నేత్రదాత కు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు , క్యాతం మల్లేశం, మధుకర్, మండల అధ్యక్షుడు కొంద్ర వేణు, సారంగం తదితరులు నేత్రదాత కుటుంబ సభ్యులను అభినందించారు.

## పద్మశాలి సేవా సంఘం గ్రామ అధ్యక్షునిగా మేరుగు రమేష్

**సూర్య జూలపల్లి**



పద్మశాలి సేవా సంఘం గ్రామ అధ్యక్షునిగా మేరుగు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్ర ంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో ఆది వారం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి పర్య వేక్షణలో ఎన్నికలు నిర్వహించగా సభ్యులందరూ కలిసి మేరుగు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొండ సత్యనారాయణ,కోడూరి రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శిగా సిరిపురం సత్యం,కోశాధికారిగా మేరుగు కనుకయ్య,కార్యవర్గ సభ్యులుగా రుద్ర రాజేశం,అందె కనకయ్య,నాగుల వెంకటేశం,కోడూరి శ్రీనివాస్,బైరి భూమయ్య, మహిళా అధ్యక్షురాలుగా కొండ విజయ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు బుర్ల ధనుం జయ, చిప్ప భాస్కర్ స్వతంత్ర కుమార్, గ్రామ పద్మశాలి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒలంపిక్స్ డే వేడుకలు

**సూర్య మెట్‌పల్లి:-**



జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఒలంపిక్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేం కు పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి పాత బస్టాండ్, కూరగాయల మార్కెట్ మీదుగా టార్చ్ రన్ నిర్వహించారు. ఈ రన్ ను జిల్లా అట్లాంటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు బాల్యం నుండి క్రీడల పట్ల ఆసక్తి చూపే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు గజలి రాందాస్, మరుపల్లి కార్తీక్, ఫిజికల్ డైరెక్టర్ రవీందర్, మాజీ ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, గాజా రాజారెడ్డి, క్రీడాకారులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని మైతాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని,ఉచిత బస్సు తో పాటు,పలు సంక్షేమ పథకాలను సకాలంలో ప్రజలకు అందించడంలో ముఖ్యమంత్రి సేవలు అభినందనీయమని, రైతు రుణమాఫీ కోసం కేబినెట్ ఆమోదం తెలపడం కూడ గొప్ప కార్యక్రమం అన్నారు. అనంతరం పార్టీ మండల నాయకుడు తలారి రాజేష్ మాట్లాడుతూ ఏకకాలంలో 31 వేల కోట్లు మంజూరీ చేసి,రైతు రుణమాఫీ చేయడం ద్వారా రైతు యొక్క సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ మరే ఇతర ప్రభుత్వం చేయలేదని,గతంలో వైయస్సార్ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చిందని,మరల రెండు లక్షల రూపాయలు తీసుకున్న రైతులకు పూర్తి రుణమాఫీ చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వ కేబినెట్ ఆమోదం పొంది,ఆగస్టు 15 లోపు అమలుకు అనేక సవాల్లు ఉన్నప్పటికీ, రైతుల సంక్షేమమే లక్ష్యమని ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అజారుద్దీన్ నాయకులు గరిపెల్లి శ్రీనివాస్,భూస గంగమల్లయ్య,అనుమల్ల సత్యనారాయణ,నెమిళ్ళ స్వామి,కొల్ల వేణు,వంగ మల్లయ్య,నారాయణ,రఘుపతి,ఎల్లయ్య, మోహన్ రెడ్డి,పోచయ్య,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలు

**- ఆర్టికల్ 370 కోసం పోరాడిన ధీరుడు, గొప్ప దేశభక్తుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ.. - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం విద్యానగర్ (వినాయక నగర్ చౌక్) లో బిజెపి నగర పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ (బలిదాన్ దివాస్ ) వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1901 జూలై 6 న జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడన్నారు . 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించే వారిని, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా గుర్తింపు పొందారన్నారు. 1951 న జనసంఘ్ పార్టీని స్థాపించి, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా జూన్ 23, 1953 న మరణించే వరకు కొనసాగ రన్నారు . జూన్ 23ని ముఖర్జీ వర్ధంతిగా మాత్రమే కాకుండా, రాజ్యాంగం నుండి ఆర్టికల్ 370 రద్దుకు తీర్మానం చేసిన రోజు గా కూడా జరుపుకుంటాన్నమన్నారు. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన దీరుడు, దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట రెడ్డి , విను కొండ నాగేశ్వర్ రెడ్డి , గుర్రల వెంకటరెడ్డి, పల్లె పాటి సంపత్ రావు , పుప్పాల రఘు , అసె ంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, ఎడమ సత్య నారా యణ రెడ్డి, గుంజేటి శివకు మార్, రాగి సత్యనారాయణ,కచ్చు మధు, బండ రాకేష్, శీతల రమే ష్ చంద్ర, చందు గౌడ్, విద్యాసాగర్, మాతంగి హమ్మయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సంద ర్భంగా ఆదివారం వీణవంక మండల కేంద్రం లో 103, 104, 105, 106 బూత్ లలో బిజెపి నాయకులు మొక్కలు నాటి వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని నరేష్, మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, దాసరపు అశోక్, కూచనపల్లి రాకేష్, కూచనపల్లి గణేష్ తదితరులు హాజరై మాట్లాడుతూ అఖండ భారతదేశ స్ఫూర్తిని గుండెగుండెలోనూ రగిలించిన జాతీయవాది, నిరాండబరతకు నిదర్శనంగా నిలిచిన జననేత, దేశభక్తికి నిలువుటద్దంగా నిలిచిన స్ఫూర్తిప్రదాత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. భారత దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఉద్యమం ప్రారంభించారని, కాశ్మీర్ కోసం ప్రాణాలనే త్యజించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.

## వితంతువుల పై వివక్ష తగదు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



సమాజంలో వితం తువులపై వివక్ష చూపుతున్నారని, ఇది తగదని హుజురాబాద్ మానవ హక్కుల కమిటీ అధ్యక్షురాలు లతా రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలో వితంతువులకు జరుగుతున్న నిరాధారణ గురించి వివరించారు. అనాధిగా జరుగుతున్న వివక్షత తగ్గాలని, రూపుమాపాలని కోరారు. వితంతువుల మనోభావాలను ప్రజలు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కేంద్ర మేనేజర్ ఎండి. కాజాబి, కో ఆర్డినేటర్స్ లీలా, రజిత, విజయ, మౌనిక, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రాజపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలో ఎన్.వై.కే కరీంనగర్ యువశక్తి యూత్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రజలకు గుండె సంబంధ వ్యాధులతో పాటు బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలను వరంగల్ కు చెందిన గుండె నిపుణులు డాక్టర్ భగీరథ అత్తే నిర్వహించారు. శిబిరం అనంతరం డాక్టర్ భగీరథ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ శక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగాల అశోక్, సభ్యులు భరత్ రెడ్డి, వెంకటేష్, చరణ్ తేజ, కావ్య, మధు, వందన, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా

**సూర్య, హుజురాబాద్**



ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యల సాధన కోసం ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహి స్తున్నట్లు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట ప్రధాన కార్యదర్శి జన గాం రాజమల్లు అన్నారు. ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ ఆవరణలో ఆయన కార్మికులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 26,000 వేల వేతనం ఇవ్వాలని, ఇంతే కాకుండా అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని అన్నారు. వీటి సాధన కోసం ఈనెల 26 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ టౌన్ అధ్యక్షులు ఎండి. అంజు, ఉపాధ్యక్షులు రాసపల్లి సరోజన, సమ్మక్క, క్రాంతి కుమార్, మొగిళి, కోశాధికారి రోంటాల రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, రాజు, సహాయ కార్యదర్శి రాజేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇది రైతుల మేలుకోరే సర్కార్

**సూర్య, వీణవంక**



ఇది రైతుల మేలుకోరే సర్కార్ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని వల్భాపూర్ ఎంపీటీసీ జీడీ దేవేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర సర్కార్ రైతు రుణమాఫీ కి ముందుకు రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రైతు సర్కార్ అని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ రుణమాఫీ రైతులకు ఊరటనని, టిఆర్ఎస్ నాయకులు రుణమాఫీ పై మాట్లాడిన మాటలకు ఇప్పుడు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**సూర్య, వీణవంక**

భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మండల అధ్యక్షుడు బొనగాని ఎల్లయ్య ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ విజేందర్ రెడ్డి, శ్రీమంతుల సురేష్, రాచర్ల అనిల్, ఉయ్యాల రమేష్, బండి సంపత్, ఎలుబాక చారి తదితరులు పాల్గొన్నారు.



## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామ 1992-93వ పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో రుద్రారం రమేష్ కుటుంబ సభ్యులకు 20వేలు ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మన అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దుల శంకర్,పున్న అశోక్,వరియేగుల అనంతస్వామి,బొల్లంపల్లి రవిందర్,ఎగ్గోజు సుదర్శనాచారి పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని మాల సామాజిక వర్గం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయబద్ధంగా ఏకరూప దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. బోనాల ను వేప రెమ్మలు,పసుపు కుంకుమలతో అందంగా అలంకరింపజేశారు. మొదటి బోనంమాల సంఘం అధ్యక్షులు గొల్లపల్లి మోహన్ భాగ్య దంపతులు ఇంటి నుండి బయలుదేరింది. మహిళలందరూ పోచమ్మను కొని ఆడుతూ బోనాలను ఎత్తుకోగా బైండ్ల డప్పు సప్పులతో ఆటపాటలాడుతూ పురవీధుల గుండా బోనాలను పోచమ్మ గుడి వద్దకు తీసుకొని వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు సామాజిక వర్గం మహిళలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ తో ఈ నెల 24వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తామని, అదే విధంగా అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని మాట్లాడడం కార్మిక వర్గం అందరూ కూడా వ్యతిరేకించాలని, వీటికి వ్యతిరేకంగా సింగరేణిలోని కార్మికులంతా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు మట్ట ఓదేలు, శ్రీనివాస్, సది, శ్రీనివాస్, ఎన్.సత్తి, గట్టు, మురళి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## వృధాగా మారిన మున్సిపల్ మూత్రశాలలు

**సూర్య, హుజురాబాద్**



ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ పాలకవర్గం ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన మూత్రశాలలు నిరుపయోగంగా మారాయి. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదాన సమీపంలోని లైబ్రరీ ముందు ఏర్పాటు చేసిన మున్సిపల్ మూత్రశాలలు ఆరంభ శూరత్వంలో మారిపోయాయి. పాత మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు ఉపయోగకరంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన మూత్రశాలలు నిర్వహణ లోపంతో అక్కరకు రాకుండా పోయాయి. ప్రారంభించిన కొన్నాళ్లు బాగానే ఉన్నప్పటికీ తరువాత వాటిని పట్టించుకునే నాధుడు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. మున్సిపల్ పాలకవర్గం ఆలోచన మంచిదైనప్పటికీ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలకు అక్కరకు రాక మూత్రశాలలు వృధాగా మారాయి. దీంతో ప్రజాధనం కూడా వృధా అయింది. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు మూత్రశాలలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ ఝూ

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ ఝూ దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ ఏఎస్సై చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అభినందనీయం**

**- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండలాధ్యక్షులు : చెన్నాడి గోవర్ధన్ రెడ్డి**

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**- కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు : వకులాభారణం శ్రీనివాస్**



**సూర్య, వేములవాడ రూరల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో ఏక కాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అమ లుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలబి షేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఆమోదం తెలియజేయడం అభిన ందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్,జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి సామ తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్ యక్షులు సంఘ స్వామి,ఎంపీటీసీ బొడ్డు రాములు, బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం,ఎస్సీ సెల్ అధ్యక్షులు రొండి రాజు,ఎస్టీ సెల్ అధ్యక్షులు మానుపాటి పరశురాం,జిల్లా కార్యదర్శి బాలసాని శ్రీనివాస్,మాజీ ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల ఎల్ల గౌడ్,జాగిరి సురేష్,చెరుకు శంకర్,బత్తిని ఎల్ల గౌడ్,జంకె సత్తయ్య, రమణారెడ్డి, హరిన ందన్ రెడ్డి, జగన్ రెడ్డి, పుల్లూరి రమేష్,సుద్దాల కైలాసం,కొంపల్లి శ్రీకాంత్, రోమాల ప్రవీణ్, భూమయ్య, విక్కుర్తి రాజు, విక్కుర్తి ఆంజనే యులు,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల పై మండల విద్యాధికారి చర్యలు తీసుకోవాలి

**- బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్**

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో పలు ప్రైవేట్ విద్యా సంస్థ లు విద్య నే వ్యాపారం గా మార్చు కొని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పాఠ్య పుస్తకాలు, టై, బ్యాడ్జీ, బెల్ట్, తదితర పేరిట నిలువు దోపిడీ చేస్తూ సొమ్మును దండిగా ఆర్జిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యా వ్యాపారం చేస్తుంటే సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు ఉండటం శోచనీయమని,అధిక ఫీజులు వసూలు చేస్తూ నర్సరీ నుండి 10 వ తరగతి వరకు రూ. 20 వేలు నుండి రూ. 1లక్ష వరకు దండుకుంటున్నా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ప్రైవేట్ విద్యా సంస్థలు "విద్య"ను అదునుగా చేసుకొని విచ్చలవిడిగా అధిక ఫీజులు,పుస్తకాల దందాలు నిర్వహిస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్ర స్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని, అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల పర్వాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు.లేని యెడల తీవ్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్వీ వేములవాడ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో తుమ్మల దిలీప్, రాకేష్, సందీప్, మహేందర్, అశు పాల్గొన్నారు.

## నేడు దత్తాత్రేయ ఆలయంలో రుద్రాభిషేకాలు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వరదవెల్లి దత్తాత్రేయ స్వామి ఆలయంలో రుద్రాభిషేకలు.నేడు సోమ వారం రోజున శృంగేరి వేద పండితుల చేత శత రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగు తుంది ఉదయము ఎనిమిది గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమాలు 12 గంటల 30 నిమి షాలకు దత్తాత్రేయ స్వామికి హారతి కార్యక్రమం తరువాత నీలకంఠ భజన మండలి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అన్నదాన కార్యక్రమం కూడా ఉన్నది కాబట్టి దత్త భక్తులంతా పాల్గొనవలసినదిగా దత్తాత్రేయ ఆలయ కమిటీ తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో వివక్ష పై మున్సిపల్ కౌన్సిలర్ నిరసన

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులలో వివక్షను నిరసిస్తూ 13వ వార్డు కౌన్సిలర్ జాగీరు శైలజ శ్రీకాంత్ నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం 13 వ వార్డులో అసంపూర్తిగా వదిలివేసిన రోడ్డు పని వద్ద నిలబడి నిరసన వ్యక్తం చేసిన వార్డు కౌన్సిలర్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధి లో భాగంగా వచ్చిన 15 కోట్ల నిధులలో తన వార్డుకు 19 లక్షల రూపాయలను కేటాయించారని, కానీ 15 లక్షల రూపాయల విలువ గల పనులు మాత్రమే చేసి మిగతా పనులు చేయడం లేదని ఆమె వాపోయారు.అసంపూర్తిగా మిగిలిపోయిన మిగతా నాలుగు లక్షల పనులను వెంటనే పూర్తి చేయాలని, లేకుంటే పనులు ప్రారంభించిన రోజు కొబ్బరికాయలు కొట్టడానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లకు కొబ్బరికాయలు తిరిగి ఇస్తామని ఆమె వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ లో అభివృద్ధి పనుల కేటాయింపులు వివక్ష కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్, మహమ్మద్ ఇసుబ్, ఎస్.కె షబ్బీర్ భాయ్, ఎండి అజ్మత్మహమ్మద్, మహమ్మద్ షకీల్ , మహమ్మద్ రఫీక్,వార్డు యువకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ....

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి..**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత లక్షింపతీ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతిని కుటుంబానికి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కేకే మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఒకే ఏజెండా కింద ఇన్ని సంవత్సరాలు పనిచేసి అకాల మరణం పొందడం తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు హమీద్, నాయకులు ఒరగంటి నర్సింలు లక్ష్మయ్య రాఘవేందర్ రెడ్డి నారాయణ దేవయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని లాలపల్లెలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన "లాల ప్రమీల" కుటుంబాన్ని ఆది వారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట రావనవేని లక్ష్మణ్, గడ్డం భూమయ్య,లాల శ్రీనివాస్,లాల వినయ్, మహేష్,విజయ్ యాదవ్,గోస్కుల వేణు,సాయి కుమార్ తదితరులు ఉన్నారు.

## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రారంభం

**- జిల్లాలోని పాలిసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ : డాక్టర్ బి.రాజగోపాల్**

**సూర్య,వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం పాలిసెట్–2024 ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజగోపాల్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ మొదటి దశ ప్రవేశాల ప్రక్రియ చాలా కీలకమని, అభ్యర్థులు తమ అభిరుచి మేరకు వీలైనన్ని ఎక్కువ ఐచ్ఛికాలు ( ఆప్షన్స్) ఇవ్వాలని సూచించారు. పాలిసెట్ వెబ్ సైట్ ను సందర్శిస్తే గతేడాది కటాఫ్ వివరాలు లభిస్తాయని, కేటగిరీ,కోర్సు ఆధారంగా విద్యార్థులు అంచనా వేసుకొని వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకోవాలని,అయితే ముందుగా ఏ కోర్సు అంటే ఇష్టం? స్థానికంగా చదువుతారా,దూర ప్రాం తమైనా ఫర్వాలేదా?? అనే విషయం పై ఒక స్పష్టతకు రావాలని, ముందుగా ఒక జాబితాను కాగితంపై రాసుకొని ఆ తర్వాత వెబ్ ఆప్షన్స్ ఇవ్వడం మంచి పద్ధతి అని, తెలిపారు. అనంతరం కళాశాల టెక్స్టైల్ టెక్నాలజీ శాఖాధిపతి పి. ప్రభాకరచారి అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ నమోదు చేయడం గురించి వివరంగా తెలియజేశారు. పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ లో ఉపన్యాసకులు కృష్ణమనోహర్,శరణ్య,నరేష్, సాగర్,వహీద్ అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. తొలి రోజు 225 మంది అభ్యర్థుల దృవపత్రాల పరిశీలన పూర్తయిందని, కౌన్సిలింగ్ 25 వ తేది మంగళవారం వరకు జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పాలిసెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు.



## బ్యాట్ పట్టిన పోలీసులు. బంతి విసిరిన జర్నలిస్టులు..

**- పోలీస్ జట్టు విజయం...ట్రోఫీ అందజేత...**

**సూర్య గంభీరావుపేట**

విధి నిర్వహణలో ఎప్పుడు బిజీగా ఉండే పోలీసులు జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తారు. గంభీరావుపేట పోలీసులు జర్నలిస్టులు సరదాగా క్రికెట్ ఆటగాళ్ల అవతారం ఎత్తారు. పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రికెట్ ఆడారు.పోలీసులు జర్నలిస్టులు ఉత్సాహంగా పాలొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పోలీసులకు జర్నలిస్టులకు మధ్య సంబంధాలు మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు ఎస్సై రామ్మోహన్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్ లు తెలిపారు. మొదట బ్యాటింగ్ చేసిన పోలీసులకు జర్నలిస్టులకు హోరా హోరీగా పోటీ జరిగింది .విజేతగా నిలిచిన పోలీస్ బృందం టీం ట్రోఫీ అందుకున్నారు. జర్నలిస్టులు ఎర్ర శ్రీనివాస్, అబ్దుల్ రహీం, అరిగే రమేష్ సాదత్ బొంగు మల్లేశం అజ్మీరా భాస్కర్ సంతోష్ చారి శేఖర్ రెడ్డి శ్రీకాంత్ అర్జున్ రెడ్డి దేవేందర్ మహేష్ కృష్ణమూర్తి పెద్ది రాజు కానిస్టేబుల్లు జనార్దన్, జంపన్న నాగరాజు రమేష్ శ్రీనివాస్ నాగరాజు రాజు లతోపాటు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు కనికరపు రాకేష్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ ప్రధానకార్యదర్శి కనికరపు రాకేష్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి, పరిచయం చేసుకున్నారు.

## దహెగాంలో హత్య చేసిన నలుగురు నిందితులను

# అరెస్ట్ చేసిన మానకొండూరు పోలీసులు

**- కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలానికి చెందిన అనంతోజు సాయికిరణ్ (29) కు 2016 వ సంవత్సరంలో అనూష తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం బాబు ఆదర్శ్ (6), ఆరాధ్య (3) లు వున్నారు. వీరు గతంలో సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలోని ఒక కోళ్ల ఫారం నందు కూలీగా పనిచేస్తూ , అక్కడే కుటుంబంతో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడు. అదే ఫారంలో పనిచేస్తున్న భార్యాభర్తలైన బట్టి శ్రీనివాస్ , బట్టి సునీత తో స్నేహం ఏర్పడింది. దానిని ఆసరాగా తీసుకున్న మృతుడు సాయికిరణ్, బట్టి సునీతతో అసభ్యంగా ప్రవర్తించేవాడని దీనికిగాను సాయికిరణ్, బట్టి శ్రీనివాస్ మధ్య గతంలో గొడవ కూడా జరిగిందని అందుకుగాను అక్కడ పని మానేసి మానకొండూరుకు వచ్చి ఒక సామిల్ నందు కూలీగా పనిలో చేరాడు. గత ఏప్రిల్ నెల 18న ఇంట్లో నుండి పనికని వెళ్లిన భర్త సాయికిరణ్ తిరిగి ఇంటికి రాలేదని మృతుడి భార్య అనంతోజు సునీత 28 మానకొండూరు పోలీసులకు, పనికి వెళ్ళొస్తానని ఇంటి నుండి వెళ్లిన భర్త సాయికిరణ్ ఇంటికి తిరిగి రాలేదని గతంలో జరిగిన గొడవలు కారణంగా బట్టి సునీత , బట్టి శ్రీనివాస్ లపై అనుమానం ఉన్నదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మానకొండూరు పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు.గత ఏప్రిల్ 18న ఇంట్లో నుండి పనికని బయటకెళ్లిన మృతుడు సాయికిరణ్ గతంలో పనిచేసిన సిద్దిపేటలోని పౌల్ట్రీ ఫారం వెళ్లాడని , అక్కడున్న బట్టి శ్రీనివాస్ మరియు సునీత తో



గొడవకు దిగాడని, వారి మధ్య జరిగిన గొడవలో సాయికిరణ్ కు గాయమై రక్తస్రావమైందని, ఈ విషయం పౌల్ట్రీ యజమాని మృతుడి భార్య ఆనంతోజు అనూష కు ఫోన్ లో తెలిపాడని తేలింది. గొడవ అనంతరం నిందితులు ఇద్దరు అక్కడినుండి తమ స్వగ్రామమైన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం బరెగూడ గ్రామానికి వెళ్లిపోయారని తేలింది. అయినప్పటికీ మృతుడు బట్టి శ్రీనివాస్ , బట్టి సునీత లకు ఫోన్ కాల్స్ చేస్తూ వేదించసాగాడని, విసిగిపోయిన దంపతులిద్దరూ మృతుడి అడ్డు తొలగించుకోవాలనుకున్నారని , పథకం ప్రకారం సునీతచే మృతుడు సాయికిరణ్ కు ఫోన్ చేసి దహెగాం కు పిలిపించారని, గత ఏప్రిల్ 19న సాయికిరణ్ రాత్రి సమయంలో అక్కడికి చేరుకోగానే ముందే వేసుకున్న పథకం ప్రకారం %ా%1. బట్టి శ్రీనివాస్ (35), %ా%2. బట్టి సునీత (30) , %ా%3. తమ్మిడి గంగారాం (55) , %ా%4. భీమంకర్ శ్యామ్ రావు (50) లు కర్రలతో విచక్షణారహితంగా దాడిచేసి అనంతోజు సాయికిరణ్ ను హత్య చేసారని, మృతదేహాన్ని అక్కడే చుట్టు పక్కల వున్న పాడుబడిన వ్యవసాయ బావిలోపడేసి మరుసటి రోజు మహారాష్ట్ర కు పారిపోయారని తేలిందన్నారు.దాదాపు రెండు నెలలు శ్రమించి నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసి వారిపై 302, 201, 120-బి , రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ఆదివారం నాడు నలుగురు నిందితులను గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా , గౌరవ మేజిస్ట్రేట్ వారికి 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించగా నిందితులను జైలుకు తరలించారని తెలిపారు. నిందితులను పట్టుకొనుటకు కృషి చేసిన మానకొండూరు ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ అభినందించారు.

# అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మ్రోగిన వైశ్య భవన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గత 41 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్లో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు అయినటువంటి శ్రీ రాజ్ దేశ్పాండే యొక్క స్వీయ పర్యవేక్షణలో 37వ “నీ గానమే నా ప్రాణం “12 గంటల పాటు అఖండ భజన కార్యక్రమం ,రాత్రి 7 గంటల 30 నిమిషాల నుండి 11 గంటల వరకు కరీంనగర్ లోని వైశ్య భవన్ లో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కేశవ గురుస్వామి యొక్క ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భక్తి పూర్వకంగా నిర్వహించినట్లు చీఫ్ కోఆర్డినేటర్స్ మెతుకు హేమలత పటేల్ నలుమాచు చంద్రశేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ కు ఇంత మంచి సువర్ణ అవకాశాన్ని కల్పించిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈనాటి కార్యక్రమంలో 30 భజన మండలి సభ్యులు ..రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి 12 గంటల పాటు అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో దాతలుగా వ్యవహరించిన వారికి చీఫ్ కోఆర్డినేటర్స్ ఒక ప్రకటనలో



హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈనాటి కార్యక్రమంలో గురు స్వాములు పురాణం మహేశ్వర శర్మ ,నర్సింగరావు, గుండా రాధా కిషన్, రామకృష్ణ వాసు ,రాజు ,గడప నాగరాజు, విద్యార్థి గురుస్వామి,అయ్యప్ప భక్తులు ,ధార్మిక బంధువులు 15 వందల పైగా హాజరయ్యారు. లోక కళ్యాణార్థం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని సర్వేజనా సుఖినోభవంతు అని గురుస్వామి వారినిదీవించారు. అత్యంత క్రమశిక్షణతో పాల్గొన్న భజన మండలి సభ్యులకు ధార్మిక బాంధవులకు సేవలో పాల్గొన్న వారందరికీ మహిళా మూర్తులందరికీ మీడియా వారందరికీ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రధాన రహదారిపై మురుగు నీరు...

**- మురుగు నీటితో అవస్థలు.. - పట్టించుకోని అధికారులు..**

**- సమస్యను పరిష్కరించాలంటు న్న కాలనీవాసులు..**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం బరిగెలగూడెం ఎస్సీ కాలనీ డబల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుంది.



గొల్లపల్లి వెళ్లే ప్రధాన రహదారి పై నుండి మురుగునీరు వెళ్లడంతో వాహనదారులు కాలనీవాసులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు.



గత పాలకుల నిర్లక్ష్యం వలన డ్రైనేజీ పైపులు సక్రమంగా వేయకపోవడంతో పంట పొలాలకు మురుగునీరు వెళ్లకుండా రైతులు అడ్డుకట్ట వేయడంతో కల్వర్టు లేక మురుగునీరు రోడ్డుపై నుండి పారుతుంది. అధికారులు పాలకులకు ముందు చూపు లేకనే ఈ సమస్య తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**- పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జి కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈ ఓ రామకృష్ణ స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ప్రేమలత,వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సుజన, ఆర్డిఓ రాజేశ్వర్,డి.ఎస్.పి నాగేంద్రచారి, ఆలయ ఈవో రామకృష్ణ, ఏఈఓ బి. శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంత్రి పొన్నం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నగరంలోని మాచర్ల గార్డెన్స్ లో మంత్రి పొన్నంను పలువురు జర్నలిస్టులు కలిశారు. ఇటీవల చింతకుంట, మల్కాపూరు లో విలేకరులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు ఇరిగేషన్ శాఖ నుంచి కావల్సిన ఎన్ వో సీ తెప్పించేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా అని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తా అని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొండ లక్ష్మణ్, సాక్షి బ్యూరో ఇన్చార్జి అనిల్ కుమార్, ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్, ఎండి శుకూర్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వీడియో జర్నలిస్టు, దాడి సంపత్ కుమార్, ఎన్టీవీ వీడియో జర్నలిస్టు, దండు సంపత్, మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్, కోల తిరుపతి, 10టీవీ వీడియో జర్నలిస్ట్ సుదీర్, మహేందర్, పాల్గొన్నారు

# రాజన్న సేవలో విప్ ఆది

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గెస్ట్ హౌస్ లో ఆదివారం రాజన్న లయ అభివృద్ధి, వేములవాడ పట్టణ అభివృద్ధి పనుల కొరకై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం ప్రారంభానికి ముందు ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేదొక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈ ఓ రామకృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించి,స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.



### త్రాగునీటి అవస్థలు చూసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కుటుంబాలకు

# త్రాగునీటిని అందించిన సిరిపురం లావణ్య నాగప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని స్థానిక కమాన్పూర్ గ్రామం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లో రోజు రోజుకి త్రాగునీరు సమస్యలు పెరుగుతున్నాయి. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన డబ్బులు బెడ్ రూమ్ ఇళ్లలో కనీసం త్రాగునీటి ట్యాంకర్ ను కూడా నిర్మించుకోకపోవడం గుద్దురంగా ఉందని కాంగ్రెస్ నేత సిరిపురం నాగప్రసాద్ ఎద్దేవా చేశారు. రోజులుగా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కమాన్పూర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కుటుంబాలను సందర్శించిన సిరిపురం నాగప్రసాద్ వారి నీటి సమస్యను అర్థం చేసుకొని తన వంతు సహకారాన్ని అందించాలని సంకల్పించుకొని ఆదివారం తన సొంత ఖర్చులతో త్రాగునీటి ట్యాంకర్లను తెప్పించి డబుల్ బెడ్ రూమ్ కుటుంబాలకు అందించడం జరిగింది. ఈ విషయమై డబల్ బెడ్ రూమ్ కుటుంబాలు ప్రజలు సిరిపురం లావణ్య నాగప్రసాద్ లను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య మాట్లాడుతూ గత



ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే నామమాత్రంగా డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించాయని, కనీసం వాటి అవసరాలను కూడా పట్టించుకోకుండా త్రాగునీటి సమస్యతో పాటు ఎన్నో రకాల సమస్యలు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందించారని మండిపడ్డారు. కమాన్పూర్ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం తమ పోరాటం కొనసాగుతోందని, కమాన్పూర్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ గ్రామ ప్రజలకు తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని సన్మానించిన గుర్రాల మల్లేశం ముదిరాజ్...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొ దటిసారిగా కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన సందర్భంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ బాధ్యు లందరూ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తరలివచ్చిన మత్స్యకారులు బండి సంజయ్ కి చేపలను అందించారు. కులవృత్తికి సంబంధించిన పలు వస్తువుల నమూనాలను కేంద్రమంత్రి బండి బండి సంజయ్ కి ఈ సందర్భంగా వారు బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు తాను అండగా ఉంటానని, ఏ లాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటన్నింటినీ పరిష్కరించడానికి శాయి శక్తుల కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పోలు లక్ష్మణ్ , కోలకాని నరసయ్య , భాష వేణి భాను ప్రకాష్, నెల్లి శ్రీనివాస్, బడానినరేందర్, అరిగెల రాజయ్య, కంకటి రాజారాం, చొప్పరి అంజయ్య, కుంభం మల్లయ్య, మ్యా కల తిరుపతి, తిప్పరి వేణి లక్ష్మణ్, జరిగే లతిరుపతి, పండుగ బాలు , మండల కనకయ్య, కీర్తి లక్ష్మణ్, బోయిని సంతోష్, జెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు నుండి కిందపడి గాయాల పాలైన గీత కార్మికుడు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతి వృత్తిరీత్యా ఉదయం 9 గంటలకు తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారి కింద పడడం జరిగిందని అది చూసిన తోటి గీత కార్మికులు హుటాహుటిన అతన్ని చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రైవేట్ సంజీవని హాస్పటల్లో చేర్పించారని తెలిపారు. ఈ ప్రమాదంలో అతనికి పక్క ఎముకలు విరిగాయని, కావున అతనికి ప్రభుత్వం నుండి, గౌడ కార్పొరేషన్ నుండి ఆర్థిక సాయం అందించాలని సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమౌళి గౌడ్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోటపోతుల దేవేందర్ గౌడ్, మోత్కూర్ శ్రీనివాస్ గౌడ్, పైడిపల్లి వీరాస్వామి గౌడ్, ఆరెల్లి తిరుపతి గౌడ్, బొమ్మ నరసయ్య గౌడ్,దొరి తిరుపతి గౌడ్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## మండల్ జనరల్ బాడీ సమావేశం...

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలం పరిషత్ జనరల్ బాడీ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ వసంత హాజరుకానున్నట్లు ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు తెలిపారు. ఎంపీటీసీలు అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## సింగరేణిని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం

**- మండల బిజెపి అధ్యక్షుడు బిరుదు గట్టయ్య**

**సూర్య ముత్తారం**



సింగరేణిని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం. పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలన అసమర్థతతోనే సింగరేణికి అన్యాయం జరిగిందని ముత్తారం మండలం బిజెపి అధ్యక్షుడు బిరుదు గట్టయ్య ఆరోపించారు. ముత్తాం ంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడిచెర్ల జెన్కో, కోయగూడా, ఇల్లందులలో ఏర్పడిన గ నులను బిఆర్ఎస్ ప్రవేట్ వ్యవస్థకు మద్దతు తెలిపి అప్పజెప్పిన విషయం మరిచి బిజెపిని నిందించడం సరికాదన్నారు. రాష్ట్రంలో సింగరేణిని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంచడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రస్తుతం ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి బిజెపి పై అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా అధికారం పోయిన తర్వాత మరో రకంగా మాట్లాడడం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. నరేంద్ర మోడీ సారాద్యంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రపంచానికి ఆదర్శం అవుతుందని అన్నారు. ముచ్చటకు మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వానికి గత పది సంవత్సరాలలో ఎలాంటి మచ్చ లేదని అలాంటి బిజెపి ప్రభుత్వాన్ని నిందించడం మూర?త్వమని అన్నారు.

## రైతు రుణమాఫీతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**సూర్య - సుల్తానాబాద్**

రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్ట ణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నేతలు రైతులతో కలిసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు వురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రైతులందరికీ రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు సిద్ధం ప్రణాళికలు సిద్ధం చేయడం హర్షణీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానని ప్రకటించిన బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, ధన్నాయక్ దామోదర్ రావు, ముస్త్యాల్ రవీందర్ అమీరిశెట్ట్ రాజలింగం, కుమార్ కిషోర్ చిలుక సతీష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం లోని అల ుగునుర్ ఎనిమిదో డివిజన్లో ఎని మిదో డివిజన్ అధ్యక్షుడు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో రైతు డిక్లరేషన్ లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. రేణికుంట గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో ,సీఎం రేవంత్ రెడ్డి మినిష్టర్ పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతులకు తీపి కబురు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతు పక్షపాతి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్, రామగిరి మండలాల్లో తెలంగాణ రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీకి కేబినెట్ పచ్చజెండా ఊపడంతో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి పాలాభిషేకం మరియు స్వీట్లు పంపిణీ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సెంటినరీ కాలనీ లోన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపు, కాటం సత్యం, రత్నాపూర్ లోని రైతు వేదిక వద్ద ఉడుత శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట క్రాస్ రోడ్డులో గంజాయి పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్డు ఓ శుక్రవారం రాత్రి పోలీసులు గంజాయి పట్టుకున్నట్లు తెల్సింది. రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు కలిసి నాగేపల్లి కి చెందిన ఒక యువకుని వద్ద నుంచి భారీగా గంజాయి పట్టుకున్నట్లు సమాచారం. ఇతను ఇచ్చిన సమాచారంతో కరీంనగర్ మండలం మొగ్ధుంపూర్ గ్రామానికి చెందిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

## ఘనంగాడాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, మహిళా మోర్చ అధ్యక్షురాలు కటకం లత, కంచర్ల నరసయ్య, నక్క ఆనందం, ముత్యాల మధు, పోరండ్ల మహేష్, జవ్వాజి రాజ్ కుమార్, నీలం రవి, బావు రాకేష్, పులి సంకీర్త, తాటిపాముల శ్రీకాంత్, పోతిగంటి శ్యామల, కొక్కు గంగవ్వ, సునీత, సుజాత, లావణ్య, తదితరులుపాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం స్థానిక క్లబ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం 2024-25 సంవత్సరానికి గాను క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ ఉపాధ్యక్షులుగా డి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రామేశ్వర రావు, కార్య నిర్వాహక కార్యదర్శిగా ముస్త్యాల రవీందర్, సాంస్కృతిక కార్యదర్శిగా దూడం రమేష్, కోశాధికారిగా అబ్దుల్ ఖాలీక్ తో పాటు కార్యవర్గ సభ్యులు గా యం. రాజేంద్ర ప్రసాద్, వీర లక్ష్మణ్, మైసయ్య, శ్రీధర్, దామోదర్ రావు, అశోక్ రావు, లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఏ.రాజయ్య, ఏ.నర్సయ్య, యం. యుగంధర్ లు వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు సభ్యులు అభినందించారు.

## ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో పాటు ధర్మారం గ్రామంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల్కర్ బాలాజీ, బిజెపి మండల అధ్యక్షుడు రామచంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఆదేశాల ప్రకారం ఏ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా రావి చెట్టును నాటి శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు అర్పించారు. ఏక్ దేశ్ మే ధో ప్రధాన్ దో నిషాన్ దో విధాన్ నహి చలేగా అని నినదించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు వెలిశాల రవి, బొల్లారం తిరుపతి,బూత్ అధ్యక్షులు అన్నవేని అభిషేక్, ఎర్రం సతీష్, బాలకృష్ణ విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికుని కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సిరిసిల్ల నేత కార్మికుని కుటుంబానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం కారణంగా ఆర్థిక ఇబ్బందులతో పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన కుడిక్యాల నాగరాజు అనే నేత కార్మికుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం అఖిల భారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు నేత



కార్మిక కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ ఆర్థిక సహాయం కింద కుటుంబానికి 20వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్థపు మురళి,జాతీయ కార్యదర్శి గడ్డం జగన్నాథం,రాష్ట్ర కార్యదర్శి,మాచర్ల రామచంద్రరావు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మేతకు సత్యం, రాజకీయ విభాగం అధ్యక్షులు వాసాల రమేష్, చేనేత విభాగం అధ్యక్షులు కందకట్ల బిక్షపతి, సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి మండల సత్యం, జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య,పట్టణ ఉపాధ్యక్షులు మోర రవి,పట్టణ ఉపాధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య,కార్య నిర్వాహక కార్యదర్శి గౌనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో స్థానికులకు సీట్లు కేటాయించాలి

**- లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మరిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో స్థానికులకు 10 శాతం సీట్లు కేటాయించాలని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మరిలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు ఐక్యవేదిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను సీబీఎస్ఈ సిలబస్ అనుసంధానం చేయడం జరిగిందన్నారు. దీంతో స్థానిక జిల్లా ట్రైబల్ పిల్లలకు సీట్లు లభించడం లేదని అన్నారు. ఒక తరగతిలో 80 మంది ఉండాల్సిన విద్యార్థులను 60 మందికి తగ్గించారన్నారు. దీంతో స్థానికులకు సీట్లు దొరకడం లేదని అన్నారు. ఏకలవ్య పాఠశాలలో స్థానికులకు సీట్లు కేటాయించాలని లేదంటే జిల్లాలో మరో ట్రైబల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, కుమ్మరి దిలీప్,వెంకటేష్,రాజేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

**- ఎస్సై చిరంజీవి**

**సూర్య మెట్‌పల్లి:-**

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆదివారం జగి త్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి ఏడుగురుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి. ఏడు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ ప్రకాష్ సిబ్బంది ఉన్నారు.

## కుక్కల దాడిలో మనుబోతు మృతి

**సూర్య కోనరావుపేట**



కుక్కల దాడిలో మనుబోతు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామ శివారు లోని సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలోకి మనుబోతు రావడంతో వీధి కుక్కలు దాని వెంటపడి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన మనుబోతును తాడుతో చెట్ల పొదల నుండి బయటకు లాగి రక్షించే ప్రయత్నంలో తీవ్రంగా రక్తస్రావం అయ్యి అటవీ జంతువు మృతి చెందింది. అటవీ శాఖ సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతోనే మృతి చెందిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పశువైద్యాధికారి తో పంచనామా నిర్వహించి మనుబోతు కళేబరాన్ని ఖననం చేసినట్లు డీఆర్వో బాపురాజు తెలిపారు. అటవీ జంతువుల సంరక్షణకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం నకు విశేష స్పందన

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె చౌరస్తాలో గల శ్రీ పావని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డా.శ్రీకాంత్ రెడ్డి, డా.పావని రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హాస్పిటల్ వైద్యులు దాదాపు 200 మంది రోగులకు ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ తాజ మాజీ సర్పంచ్ పాదం రాజు మాట్లాడుతూ వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ అంజనేయులు, నరేంధర్, రాజేంధర్, రవింధర్, మల్లారెడ్డి, ప్రభాకర్, జలేంధర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో రహదారిపై నేల కూలిన చెట్టు

**సూర్య హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఆదివారం కురిసిన వర్షానికి రహదారిపై చెట్టుమీద కూలింది. ఈ సమయంలో రహదారిలో ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చెట్టు కూలిన ప్రదేశం పక్కన ఒక కిరాణా దుకాణం ఉంది. ఈ సంఘటనలో ఎవరికి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## వారసంత తైబజారు వేలం

**సూర్య జూలపల్లి**

జూలపల్లి గ్రామ పంచాయతి పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే వారసంత తైబజారు వేలం జూన్ 25న ఉ.10.30నిబీలకు కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి అనంతుల లచ్చయ్య తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఆసక్తి గలవారు ఈనెల 25 ఉ.10 గంటలలోపు రూ.5000 డిపాజిట్ చెల్లించాలని, గ్రామపంచాయతీలో ఎటువంటి బకాయిలు ఉండరాదని తెలిపారు. నియమ నిబంధనలకు కట్టుబడి వేలంలో పాల్గొనాలని పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో, హిందువుల హక్కులకై గొంతెత్తి నినదించిన చైతన్య దీప్తి, భారతీయ జన సంఘ్ ను స్థాపించి, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి ,ఏక్ దేశమే దో విధాన్, ధో ప్రధాన్, దో నిషాన్ నహి చలేగా అంటూ జాతీ జాగృతికై గళమెత్తిన మార్గదర్శి, నిరంతరం దేశం కోసమే తపించిన మహర్షి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి పుణ్యతిథి సందర్భంగా వారికి ప్రగాఢ నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు బీజేపీ ప్రధాన కార్యదర్శి కాళి చరణ్ బీజేపి మండల ఉపాధ్యక్షులు ఇటికల రాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు కోశ్ని వినయ్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ కన్నె అరుణ్ కుమార్,ఎర్రోళ్ల బాలయ్య,కుక్కల బాలయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోలంపల్లి గ్రామం లో ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-03 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం మల్లాపూర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 21 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందం గా గడిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పపల్లి వ్యక్తి పై పోలీసులకు మహిళ సంఘాల సభ్యుల పిర్యాదు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని ఇప్పపల్లి గ్రామానికీ చెందిన ఓ వ్యక్తి పై అదే గ్రామానికీ చెందిన మహిళా సంఘాల సభ్యులు ఆదివారం పోలీసు స్టేషన్ లో ఎస్సై నవీన్ కుమార్ కు పిర్యాదు చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం ఓ వ్యక్తి వద్ద కొంత భూమిని మహిళ సంఘ భవనం కోసం కొనుగోలు చేశామని, ఆ భూమి నా పేరు ఉందని ఆ గ్రామానికీ చెందిన స్వామి అనే వ్యక్తి మమ్మల్ని బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు మహిళ సంఘాల నాయకురాళ్ళు తెలిపారు.

### మహిళ సంఘాలకు అండగా ఉంటా

**బిసి సంఘాల జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్**

ఇప్పపల్లి మహిళా సంఘాల సభ్యులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మహిళలకు చెందిన భూమిని ఎవరు ఆక్రమించిన, బెదిరించిన వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అన్నారు.

## ఇల్లందకుంట మండల కళాకారుల కమిటీ అధ్యక్షునిగా కోడూరి రవీందర్

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశాన్ని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో జిల్లా అధ్యక్షులు వంగ సుధాకర్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇల్లందకుంట మండల కళాకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్ష్మాజీ పల్లి గ్రామానికి చెందిన కోడూరి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఇల్లందకుంట కు చెందిన అప్పల రమేష్, ప్రధాన కార్యదర్శిగా సిరిసేడు కు చెందిన బొమ్మెడు తిరుపతి గౌడ్, సహాయ కార్యదర్శిగా మల్యాల కు చెందిన గురుకుంట్ల సాంబయ్య, కోశాధికారిగా లక్ష్మాజిపల్లి కి చెందిన దేవేందర్ రెడ్డి, జిల్లా డైరెక్టర్ గా లక్ష్మాజి పల్లి కి చెందిన బండి మల్లయ్యలు ఎన్నిక కాబడ్డారు.

## రైతు నేస్తం ...కాంగ్రెస్ హస్తం

**- రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకుల హర్షం**

**సూర్య కోనరావుపేట**



రైతు నేస్తం కాంగ్రెస్ హస్తమని, కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం జరుగుతుందని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. రైతులకు ఒకేసారి 2 లక్షల వరకు రుణమాఫీ కీ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంతో కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఏకకాలంలో రుణమాఫీ కి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని అన్నారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్ తోనే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,ఎంపిటిసి చారి, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొట్టె రుక్మిణి,జిల్లా కార్యదర్శులు తాళ్ళపల్లి ప్రభాకర్,కచ్చాకాయల ఎల్లయ్య,నందు గౌడ్,ప్రభాకర్ రెడ్డి,రాస రవీందర్ రెడ్డి,పాకాల వినయ్ గౌడ్,అబ్బసాని దినేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి**

మండలంలోని గూడ్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటల తో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ఆది శ్రీనివాస్ కు



శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆది తో పాటు మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు,గ్రామ శాఖ ప్రెసిడెంట్ మిట్టపెల్లి భూమా రెడ్డి, బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదారి లాజర్,నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, తోకల రవీందర్,తనిఖీ రాజం,కొంక రాజం,కాటిపెల్లి దశరథ్ రెడ్డి,ఎండీ మజీద్,కుంట నారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జువ్వాడి ని కలసిన సీ ఐ...

**సూర్య మెట్‌పల్లి:-**



మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చిన నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను కలిశారు. ఆదివారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో కలవగా జువ్వాడి నర్సింగరావు సీ ఐ నిరంజన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003-2006 సం బీకామ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చదువుకునే సమయంలో జరిగిన మధుర స్మృతులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు ఆ సమయం లో చదువు చెప్పిన గురువులను సన్మానం చేశారు . ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నర్సయ్య పరశురామ్ సార్ కృష్ణ మరియు ఆంజనేయులు పూర్వ విద్యార్థులు కృష్ణ, హరిబాబు, కిరణ్ వంశీకృష్ణ , మహేందర్ కార్తీక్ ఉమాదేవి సుమతీ నాగ జ్యోతి , కవిత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా శ్రేణుల అధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ బలిదాన్ దివస్

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం భాజపా శ్రేణుల అధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు,భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ ను రెండు భాగాలు చేస్తూ భారతదేశంలో భాగమైన కాశ్మీర్ ను రెండు భాగాలు చేస్తూ ఆర్టికల్ 370 ని అమలుచేయడాన్ని నిరసిస్తూ ఒకే దేశంలో రెండు నినాదాలు,రెండు విధానాలు, రెండు జెండాలు ఉండకూడదని కాశ్మీర్ కి వెళ్లి దేశం కోసం బలిదానమైన డాక్టర్ శ్యామ ప్రసాద్ సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు,బిజెపి నాయకులు రాపెల్లి శ్రీధర్,నామాల శేఖర్,బిల్ల కృష్ణ,అన్నం నర్సయ్య,సగ్గు రాహుల్,కోరెపు నరేష్,ఖమ్మం పృథ్వి రాజ్,రమేష్,తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా కమలాకర్ రెడ్డి

**-బాధ్యతలు స్వీకరిస్తున్న కమలాకర్ రెడ్డి..**

**సూర్య గంభీరావుపేట:**

గంభీరావుపేట మండల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా నెవూరి కమలాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం క్లబ్ ప్రతినిధుల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. కార్యదర్శిగా నరసింహారాజు, కోశాధికారిగా నాగరాజు గౌడ్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, శంకర్, సంతోష్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, కిషన్, ప్రశాంత్, స్వామి గౌడ్ పాల్గొన్నారు.



## ర్యాంకర్ కు సన్మానం

**సూర్య- కోరుట్ల**

ఇటీవల విడుదలైన ఐ సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 749 ర్యాంక్ సాధించిన ఎకీన్ పూర్ గ్రామానికి చెందిన ఒల్లెం మాధురి ర్యాంక్ సాధించిగా స్వేచ్ఛ సేవ సంస్థ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాస భూమయ్య, నవీన్, కరుణాకర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన న్యూస్ ఎడిటర్..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన న్యూస్ ఎడిటర్ డి ప్రసాద్ హైదరాబాద్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ప్రసాదును శాలువతో సన్మానించారు. మంత్రి దృష్టికి జర్నలిస్టుల సమస్యలు తీసుకెళ్లినట్టు తెలిపారు.

## చొప్పదండిలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని మాల సామాజిక వర్గం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయబద్ధంగా ఏకరూప దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. బోనాల ను వేప రెమ్మలు,పసుపు కుంకుమలతో అందంగా అలంకరింపజేశారు. మొదటి బోనంమాల సంఘం అధ్యక్షులు గొల్లపల్లి మోహన్ భాగ్య దంపతులు ఇంటి నుండి బయలుదేరింది. మహిళలందరూ పోచమ్మను కొని ఆడుతూ బోనాలను ఎత్తుకోగా బైండ్ల డప్పు సప్పులతో ఆటపాటలాడుతూ పురవీధుల గుండా బోనాలను పోచమ్మ గుడి వద్దకు తీసుకొని వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు సామాజిక వర్గం మహిళలు పాల్గొన్నారు.

## వార్డులోని ప్రధాన సమస్యలను తీర్చాలని వినతిపత్రం అందజేత

**- 27 వ వార్డు కౌన్సిలర్ : గోలి మహేష్**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను తీర్చాలని సదరు వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ ఆదివారం ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను, జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కోరారు. ఆదివారం రాజన్న ఆలయంలో అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ఆది శ్రీనివాస్ 27 వ వార్డులో పర్యటించారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ మహేష్ వారిని కలిసి తమ వార్డులోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా వార్డులో అంగన్వాడీ భవనం లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్యాంక్ బండ్ నిర్మాణ స్థల సేకరణలో జాప్యం వల్ల వార్డులోని చాలామంది ప్రజలు వారి వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోలేకపోతున్నారని, రూ.3 కోట్లతో నిర్మించిన శ్యామకుంట మార్కెట్ ను ప్రారంభిస్తే ఎన్నో కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని,పోలీస్ స్టేషన్ ముందు నుండి భగవంతరావు నగర్ ఎదురుగా 1వ బైపాస్ వరకు దారి నిర్మించాలని,గుడి చెరువులోకి మురుగు నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని,గుడి చెరువు పక్కన 5 ఎకరాల స్థలం సేకరించి, అందులో పార్క్ నిర్మాణం చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, వార్డులోని అన్ని కులాలకు సంబంధించిన కుల సంఘ భవన నిర్మాణాలకు స్థలం కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బీజేపీ నాయకుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బత్తిని నర్సయ్య ఆదివారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తో పాటు జిల్లా స్థాయికి ఎదిగారు. ఈయన మృతి పట్ల పలువురు సంతాపం వెళ్లబుచ్చారు.

## నిరుపేద చిన్నారికి అండగా నిలిచిన విద్యా ఫౌండేషన్

**సూర్య, చొప్పదండి**

5 సంవత్సరాల అమ్మాయికి ఆపన్న హస్తం అందించి అండగా నిలిచింది చొప్పదండి విద్యా ఫౌండేషన్. చిన్నారి చదువు పూర్తయ్యేంత వరకు ఖర్చులు భరించడానికి విద్య ఫౌండేషన్ ముం దుకు వచ్చింది. చొప్పదండి మండల కేంద్రం లోని 1 వ వార్డ్ కు చెందిన బీనవేని అంజి మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు.అంజి మృతితో ఆ కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో చిన్న కూతురు అవనిత ఐదు సంవత్సరాల అమ్మాయి తన తల్లితో పాటు నానమ్మ వద్ద ఉంటోంది.తన మనమరాలును చదివించే స్థోమత లేక పోవడంతో చొప్పదండికి చెందిన విద్య ఫౌండేషన్ ను సంప్రదించారు.వివరాలు తెలుసుకున్న ఫౌండేషన్ వారు అమ్మాయి చదువు పూర్తయ్యేంత వరకు చదివించడానికి ముందుకు వచ్చారు.భవిష్యత్తులో ఎలాంటి చదువు చుదువు కుంటానని అన్నా కూడా దాతల సహకారంతో చదివిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ముగ్గురిని తీసుకున్నామని ఈ అమ్మాయితో నలుగురికి ఆపన్నహస్తం అందించినట్టవుతుందని ఫౌండేషన్ చైర్మన్ పచ్చు నూరి తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కటుకం నారాయణ, దాసరి మునిందర్,పైడా మహేష్,వల్లాల జగన్,మహేశుని మల్లేశం,బొద్దుల వెంకటేశం,ఫౌండేషన్ దాతలు: కొంజర్ల రవి,కొత్త శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా బలిదాన్ దివాన్

**సూర్య జమ్మికుంట**

భారతీయ జనసంఘ్ వ్యవ స్థాపక వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలి దాన్ దివాస్ కార్యక్రమాన్ని జమ్మి కుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ కైలాసకోటి గణేష్ మోతే స్వామి ఇంటికల స్వరూప తుడి రవిచంద్ర రెడ్డి మోడెం రాజు రావుల శ్రీనివాస్ రాకేష్ ఠాగూర్ కొండ్లె నాగేష్ మేక సుధాకర్ రెడ్డి పత్తి జనార్దన్ రెడ్డి శీలం జయప్రకాష్ గర్రెపల్లి నిరూప రాణి రాచపల్లి ప్రశాంత్ అప్పల రవీందర్ ముకుంద సుధాకర్ ఉడుగుల మహేందర్ వేముల జగన్ తదితరులు పాల్గొన్నారు.